క్లుప్తంగా

ఓటరు జాబితా పెండింగ్ వివరాల వెల్లడి


ఓటర్ల వివరాలు వెల్లడిస్తున్న సుధాకర్

గోపాలపురం: ఓటరు జాబితా పెండింగ్ వివరాలు ఆయా బూత్ లెవెల్ అధికారుల వద్ద అందుబాటులో ఉన్నట్టు నియోజకవర్గ ఓటు నమోదు అధికారి ఎం.వెంకట సుధాకర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఓటరు నమోదులో ఉన్న పెండింగ్ వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లోనూ ఆయా బూత్‌లెవెల్ అధికారుల వద్ద జాబితాలను ఉంచినట్టు తెలిపారు. ఈ నెల 24 నాటికి క్షేత్ర స్థాయిలో పూర్తి విచారణ జరిపి, ఓటర్లను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారని చెప్పారు.

ఎమ్మెల్సీ సాబ్జీకి నివాళులు


గోపాలపురంలో ఎమ్మెల్సీ సాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గోపాలపురం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎస్‌కే సాబ్జీ అకాల మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని ఎంఈఓ జి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎమ్మెల్సీ సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబ్జీ ఉపాధ్యాయులకు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి, బీసీ బాలికల హాస్టల్ ప్రిన్సిపాల్ సాయినాథ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయాల వద్ద అందుబాటులో రేషన్ వాహనం

చాగల్లు: ఏదైనా కారణాలతో ఇంటి వద్దకు వచ్చిన రేషన్ పంపిణీ వాహనంలో సరకులు తీసుకొని లబ్ధిదారుల కోసం ప్రతి నెలా 17న మధ్యాహ్నం సచివాలయాల వద్ద ఈ వాహనం అందుబాటులో ఉంటుందని ఇన్‌చార్జి తహసీల్దార్ కె.నిరంజన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార, గోధుమపిండి పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రజా పంపిణీలో ఏమైనా సమస్యలుంటే లబ్ధిదారులు 1967 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయాలన్నారు.

జ్ఞాన మందిరాన్ని సందర్శించిన ఆస్ట్రేలియా మహిళ


జ్ఞానమందిరంలో పూజలు చేస్తున్న ఆస్ట్రేలియా మహిళ

దేవరపల్లి: ఆస్ట్రేలియాకు చెందిన మహిళ ఆర్ చోడీ దేవరపల్లిలోని ఆదిశంకరాచార్యుల జ్ఞానమందిరాన్ని శుక్రవారం సాయంత్రం సందర్శించారు. మందిరంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ చోడీ మాట్లాడుతూ భారతదేశంలో ఆదిశంకరాచార్యులు నడయాడిన ప్రదేశాలు, స్థాపించిన నాలుగు పీఠాలను సందర్శించాలనే సంకల్పంతో యాత్ర చేస్తున్నట్టు తెలిపారు. పూరిలోని పీఠాన్ని సందర్శించి, మిగిలిన పీఠాలను సందర్శించాలని పాదయాత్ర చేస్తున్నట్టు చెప్పారు. 30 రోజుల క్రితం పూరిలో బయలుదేరి దేవరపల్లి చేరుకున్నట్టు తెలిపారు. సుమారు 6,500 కి.మీ. పాదయాత్ర చేయనున్నట్టు వెల్లడించారు. ఆలయ కమిటీ చైర్మన్ చలంచర్ల హరిబాబు, కార్యదర్శి టి.సత్యనారాయణ, మహిళలు ఆమెకు స్వాగతం పలికారు.

అన్ని వర్గాలకూ మేలు చేశాం

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


ప్రకాశరావుపాలెంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నల్లజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, విద్యార్థులు, రైతులకు వివిధ పథకాల ద్వారా మేలు జరిగిందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం ప్రకాశరావుపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సచివాలయ పరిధిలో అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కన్వీనర్ కారుమంచి రమేష్, వైస్ ఎంపీపీ అచ్యుతశివాజీ, శెనగన సతీష్, గోగులమండ బాజ్జి, మండల జేసీఎస్ కన్వీనర్ కటారి రాజ్‌కుమార్, సర్పంచ్ జార్జి విక్టర్, ఎంపీటీసీ నేకూరి రాజేష్, నాయకులు కరుటూరి లక్ష్మీగణేశ్వరావు, మట్టా లక్ష్మి, ముత్తిన పండమ్మ, వామిశెట్టి పరమేశ్వరావు, ముప్పిడి వెంకటరత్నం, మలుకుర్తి శ్రీను, శటారి ఏసు, చిన్ని శ్రీను, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

ఉండ్రాజవరం: రాష్ట్రం జగనన్న పాలనలోనే సుభిక్షంగా ఉందని జెడ్పీటీసీ నందిగం భాస్కరామయ్య అన్నారు. వేలివెన్ను సచివాలయం-1 పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమాభివృద్ధి వివరాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు ఎగురవేశారు. నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో ప్రతి ఇంటికి జరిగిన మేలును ప్రజాప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణబ్రహ్మానందం, ఎంపీటీసీ మల్లిపూడి పాప, ముళ్లపూడి కృష్ణారావు, కె.సుబ్బారావు, బూరుగుపల్లి శివరామకృష్ణ, సుంకవల్లి కొండయ్య, నందిగం రామకృష్ణ, పి.పార్వతి పాల్గొన్నారు.


వేలివెన్నులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ భాస్కరరామయ్య


నిడదవోలు మండలం సింగవరంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న పల్లారావు, పార్టీ శ్రేణులు

వేగేశ్వరాపురంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

తాళ్లపూడి: వేగేశ్వరాపురం సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మండల నాయకులు ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. జగనన్న అభివృద్ధి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ అభిమానుల ఇంటి వద్ద జెండాలు కట్టి, గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, గజ్జరం ఎంపీటీసీ చిన్నబ్బాయి, నాయకులు సిద్ధంశెట్టి కృష్ణ, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ అజెండా

నిడదవోలు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమమే అజెండాగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. సింగవరం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగవరం గ్రామ పరిధిలో రూ.17.30 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.7.22 కోట్లతో చేసిన అభివృద్ధి పనుల వివరాల బోర్డును పల్లారావుతో పాటు మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, సర్పంచ్ పెన్మెత్స వెంకటలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ శ్రేణులు పల్లెనిద్ర చేశారు. ఎంపీటీసీ పెన్మెత్స నిర్మల, సొసైటీ అధ్యక్షుడు పెన్మెత్స చందు, పార్టీ నాయకులు ముదునూరి జగదీష్‌వర్మ, పంచాయతీ కార్యదర్శి కేవీ సుబ్బన్న, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి పాలకావడి సేవ


దేవరపల్లిలో సుబ్రహ్మణ్యస్వామికి పాలకావడి సేవ చేస్తున్న భక్తులు

దేవరపల్లి: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా దేవరపల్లిలో ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు పాలకావడి సేవ నిర్వహించారు. సుమారు 200 మంది భక్తులు పాలకావడిలతో గ్రామంలోని అన్ని ఆలయాలను సందర్శించి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారికి అర్చకులు వంశీ క్షీరాభిషేకం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

జనవరి 5 నుంచి తెలుగు మహాసభలు


తెలుగు మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గజల్ శ్రీనివాస్, ఆపుస్మా నాయకులు

కొవ్వూరు: జనవరి 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించే తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని తెలుగు మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలో ధర్మవరం గ్రామంలో స్వర్ణ భారతీ స్కూలులో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఆంధ్రా సర్వసత్తా పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్తాధ్వర్యంలో ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య సంచాలకులు కేశిరాజు రామప్రసాద్, సుమేధ వెంకటరాజు, అపుస్మా కొవ్వూరు జోన్ ప్రెసిడెంట్ వి.నెల్సన్ ఆంటోనీ, స్వర్ణభారతీ స్కూలు కరస్పాండెంట్ పేరిచెర్ల రామకృష్ణంరాజు, శాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ మల్లెల ప్రవీణ్ కుమార్, రవీంద్ర భారతీ కరస్పాండెంట్ సత్యనారాయణ, ఏపీజే అబ్దుల్ కలాం స్కూలు కరస్పాండెంట్ వాగ్దేవి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

- ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు నివాళి


నిడదవోలులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు


కొవ్వూరు పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య నాయకులు


ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి

నిడదవోలు : రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో పట్టణ ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి జరిగింది. పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు మడిపల్లి భాస్కరం, మానేపల్లి వెంకటరమణ, ఆలమూరు రాజ, మానేపల్లి నాగేశ్వరరావు, చిలకల మల్లికార్జునరావు, చెక్కా రవికుమార్, పచ్చిపులుసు గుప్తా, బచ్చు సురేంద్ర, బచ్చు నాని, విశ్వంశెట్టి దత్తాత్రేయగుప్తా, గెల్లి సత్యనారాయణ, కేదారిశెట్టి సత్యనారాయణ, కొనిజేటి మాల్యాద్రి, కొణిజేటి నారాయణ, కారుమూరి సత్యనారాయణ, మండ ఆంజనేయులు, శ్రీరామ్ సురేష్, జైవరపు మాణిక్యాలరావు, చిలకల సుబ్బారాయుడు, కోట్ల సత్యనారాయణమూర్తి, మాజేటి నరసింహమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజలందరూ స్మరించుకోవాలి

ఉండ్రాజవరం: ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములును ప్రజలందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఆర్‌కే రాజు, కార్యాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

భారతరత్న ఇవ్వాలి

కొవ్వూరు: ఆంధ్రా రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్దుల సోమరాజు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కొవ్వూరు మెయిన్ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని, ఆయన స్మృతివనం ఏర్పాటు చేయాలని వక్తలు కోరారు. సంఘ ప్రతినిధులు మద్దుల సత్యనారాయణ, నాళం శ్రీనివాసరావు, నవ నిర్మాణ కమిటీ చైర్మన్ వలివేటి ప్రసాద్, కక్కిరాల సూరిబాబు, వంకాయల శివరామకృష్ణ, పాలెపు రాజ్‌కుమార్, కోట్ల రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

రాగోలపల్లి పాఠశాలలో..

తాళ్లపూడి: మండలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. రాగోలపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం డి.దుర్గారావు ఆధ్వర్యంలో విద్యార్థులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

చాగల్లు: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ కె.నిరంజన్ పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ కె.ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. చాగల్లు, చంద్రవరం శాఖా గ్రంథాలయాల్లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారులు గద్దే శ్రీనివాసరావు, కె.సుమన్ పాల్గొన్నారు. ఎంపీడీఓ, హౌసింగ్ కార్యాలయాల్లోను వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.

అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయాలి


దేవరపల్లిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వేణుగోపాలరావు

దేవరపల్లి: అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గుడివాడ వేణుగోపాలరావు ప్రభుత్వాన్ని కోరారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద శుక్రవారం నిర్వహించారు. శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. వేణుగోపాలరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి జాతీయ సంయుక్త కార్యదర్శి శ్రీకాకొళపు కాళీకృష్ణ, ఆర్యవైశ్య సంఘ జిల్లా నాయకులు తీగెల బలరామయ్య, కొత్తగుండ బాబూరావు, కొత్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గతంలో ఇలా ఇంటికి వచ్చేవారా?

- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు


ఉండ్రాజవరంలో మహిళలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

ఉండ్రాజవరం: గతంలో ఏ ఎమ్మెల్యే అయినా మీ ఇంటికొచ్చి, మీ సమస్యలను తెలుసుకున్నారా? మీరే ఆలోచించండి అని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు వ్యాఖ్యానించారు. ఉండ్రాజవరంలోని శివాలయం వీధి, గండికోట వారి వీధి, ఎంపీడీఓ ఆఫీసు వీధి, ప్రాథమిక పాఠశాల నంబర్-1 వరకు మండల వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికీ తిరిగి, ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సేవలపై ఆరా తీశారు. నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలు పొందిన వివిధ పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన వారు మళ్లీ గ్రామాల్లోకి వచ్చేది అరుదని, వచ్చినా ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చేవారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అందుకే నిత్యం తాము ప్రజలతో మమేకమవుతున్నట్టు చెప్పారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సర్పంచ్ మెండే వెంకట్రావు, ఎంపీటీసీ గాడి కృష్ణఫర్, సొసైటీ అధ్యక్షుడు సంకురాత్రి సుబ్బారావు, అద్దేపల్లి విజయ్‌కుమార్, మద్దిపాటి సత్య నారాయణ, మన్నె బద్రీనారాయణ, ఈ.సత్యకృష్ణ, ఆకెళ్ల శ్రీనివాసు, మారిశెట్టి నాగేశ్వరరావు, రేవాడి యల్లారావు, రాపర్తి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

యథావిధిగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ


గాంధీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న వలంటీర్లు

నల్లజర్ల: అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె బాట పట్టిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఆయా కేంద్రాల నిర్వహణకు చర్యలు చేపట్టినట్టు ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. మండలంలో మొత్తం 85 కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు కేంద్రాల తాళాలు పగులగొట్టి, స్టాక్ నమోదు చేసుకుని వలంటీర్ల సహకారంతో టీహెచ్ఆర్ పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. శుక్రవారం మొత్తం 409 మందికి పౌష్టికాహారం అందించినట్టు చెప్పారు. కేంద్రాల్లో చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. పాఠశాలల సమీపంలో కేంద్రాల్లో చిన్నారులకు స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా పౌష్టికాహారం అందించినట్టు చెప్పారు. కాగా శుక్రవారం తహసీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టి, వినతి పత్రం అందజేశారు.

తాళ్లపూడి: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు శుక్రవారం తమ ఆందోళన కొనసాగించారు. తాళ్లపూడి తహసీల్దార్ టి.రాధిక, ఎంపీడీఓ వెంకటరమణకు వినతిపత్రాలను అందజేశారు. ఇలాఉండగా, మండల అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు కేంద్రాల తాళాలు తొలగించి, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల ద్వారా పిల్లలకు మధ్యాహ్న భోజనం అందజేశారు.

పెరవలి: అంగన్‌వాడీలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. తమ న్యాయమైన కోర్కెలు నెరవేరే వరకూ సమ్మె కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

పేద పిల్లల ఉన్నత విద్యపైనా పచ్చపత్రిక అక్కసు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మండిపాటు


దేవరపల్లిలోని క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి

దేవరపల్లి: పేద పిల్లల ఉన్నత విద్యపైన కూడా పచ్చపత్రిక అక్కసు వెళ్లగక్కుతోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతోమాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు సాంకేతిక విద్యను అందించడానికి ప్రభుత్వం ఎనిమిదో తరగతి పిల్లలకు ఉచితంగా ట్యాబ్‌లు అందిస్తుండగా, పచ్చపత్రిక(ఈనాడు) దీనిని వక్రీకరిస్తూ తప్పుడు రాతలు రాస్తుందన్నారు. విద్యారంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొస్తున్న పెనుమార్పులను చూసి, ఓర్వలేక అవాస్తవాలను రాస్తోందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 5 లక్షల ట్యాబ్‌లు అందించగా, మరో నాలుగు లక్షల ట్యాబ్‌లు త్వరలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. పత్రిక ఉందని ఇష్టానుసారంగా రాయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేందుకు ట్యాబ్‌లు పంపిణీ చేసినట్టు తెలిపారు. చంద్రబాబు, రామోజీ కుటుంబాల పిల్లలు ట్యాబ్‌లు వాడవచ్చు, పేద పిల్లలు వాడరాదా? అని ప్రశ్నించారు. ట్యాబ్‌ల వల్ల తల్లిదండ్రుల నుంచి అభ్యంతరాలు లేవని చెప్పారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, పార్టీ నాయకులు కారుమంచి రమేష్, ఉండవల్లి సత్యనారాయణ, కూచిపూడి సతీష్ పాల్గొన్నారు.

సంఘమిత్ర స్కూలుకు ఎక్స్‌లెన్స్ అవార్డు

నల్లజర్ల: గత 26 ఏళ్లుగా విద్యాసేవలందిస్తున్న దూబచర్ల సంఘమిత్రా స్కూలుకు రాష్ట్ర స్థాయి స్కూల్ ఎక్స్‌లెన్స్ అవార్డును 2023-24 బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం అందజేసినట్టు స్కూలు డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాదు హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తులసీప్రసాద్ అవార్డు అందజేసినట్టు చెప్పారు.

జనరంజకంగా జగనన్న పాలన

- ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు
- పెండ్యాలలో గ్రామ సచివాలయ, ఆర్‌బీకే భవనాలు ప్రారంభం


పెండ్యాలలో గ్రామ సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు

నిడదవోలు రూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు. నిడదవోలు మండలం పెండ్యాల గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం ప్రారంభించి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశామన్నారు. సీఎం జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలన్నీ లబ్ధిదారుని ఇంటికే వచ్చి చేరుతున్నాయని చెప్పారు. నవరత్నాల పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సులకే పెద్దపీట వేసి, అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. పెండ్యాల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. గోదావరి చెంతనే ఉన్న పెండ్యాల గ్రామాన్ని ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారింకి అన్నవరం, ఉప సర్పంచ్ బైర్రాజు సత్యరాజు, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, గ్రామ అధ్యక్షుడు ఉప్పులూరి రామకృష్ణాంజనేయులు, ఎంపీటీసీ వాకా శ్రీను, సొసైటీ అధ్యక్షుడు చేకూరి చంద్రరాజు, పార్టీ నాయకులు వడ్లమూడి సోమరాజు, కొబ్బరికాయల సత్యనారాయణ, సాగిరాజు కృష్ణంరాజు, ఊబా శ్రీను, అరిగెల సురేష్, బీరా నాని, ఎంపీడీఓ పి.శామ్యూల్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు, సారా సామగ్రి ధ్వంసం


దేవరపల్లిలో మద్యం సీసాలను ధ్వంసం చేస్తున్న ఎస్ఈబీ అధికారులు

దేవరపల్లి: దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం, బీరు, నాటుసారా, బెల్లం, పంచదార, అమ్మోనియాను అధికారులు శుక్రవారం స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశారు. ఎస్ఈబీ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య ఉత్తర్వులు, జిల్లా అధికారి పిట్లా సోమశేఖర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ డీఎస్ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో వీటిని మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేసినట్టు సీఐ డి.సుధ తెలిపారు. వీటిలో ఎన్‌డీపీఎల్ ఐఎంఎల్ 1,061 బాటిళ్లు(518.665 లీటర్లు), 498 బీరు బాటిళ్లు(249 లీటర్లు), డీపీఎల్ ఐఎంఎల్ 70 బాటిళ్లు, 351 లీటర్ల నాటుసారా, 359 కిలోల బెల్లం, 49 కిలోల నల్లబెల్లం, 99 కిలోల పంచదార, 349 కిలోలు అమ్మోనియా, డ్రై ఈస్ట్ 2 కిలోలు ఉన్నాయి.